# అదన్నమాట

## కోలపల్లి ఈశ్వర్

"ప్రతి మగాడి విజయం వెనుకా ఓ స్త్రీ ఉంటుందంటారు? నీ విజయం వెనుక?" అడిగాడు అర్జునరావ్ అనంతమూర్తిని.

అనంత మూర్తి ఓ పేరున్న రచయిత.

"నా విజయం వెనుకకూడా ఓ స్త్రీనే ఉంది" చెప్పాడు అనంతమూర్తి.

"ఎవరామె?" అడిగాడు అర్జునరావ్.





"ఇంకెవరూ నా భార్య! అది సరే నువ్వీ విషయం ఎందుకడుగుతున్నట్టు?"

"మా కళాంజలి సంస్థ తరఫున అతి త్వరలో నిన్ను సన్మానించబోతున్నాం. కళాంజలి సంస్థకి నేను కార్యదర్శిని కదా! సన్మాన సమయంలో నీ గురించి నేనూ ఓ నాలుగు ముక్కలు మాట్లాడాల్సి ఉంటుంది గదా!"

"నాకు సన్మానమా?!!!" అనంతమూర్తి ఒకింత ఆశ్చర్యంగానూ మరెంతో సంతోషంగానూ అన్నాడు.

"రచయితగా నేనేవంత ఘనవిజయాలు సాధించానని?" అన్నాడు తన ఘనతని తానే తగ్గించుకుంటూ. కళాకారుడన్నవాడికి ఆపాటి వినయం ఉండటం అవసరమే!

"అయిదేళ్ళ వ్యవధిలో అయిదువందలకి పైగా కథల్రాశావు. ఇంతకన్నా ఘనవిజయం వేరే ఏం సాధించాలి? రాసినవన్నీ కాకపోయినా నీ కథల్లో కొన్ని నిజంగా ఆణిముత్యాల్లాంటివి! ఎందుకూ కొరగాని వాళ్లే ఎదురు డబ్బిచ్చి సన్మానాలు చెయ్యించేసుకుంటున్నారు ఈ రోజుల్లో. అలాంటిది అర్హుడివైన నీకు సన్మానం చెయ్యడంలో ఆశ్చర్యం ఏముంది?"

అర్జునరావ్ అలా అనేసరికి-

"నీ అభిమానానికి కృతజ్ఞుణ్ణి" అంటూ చేతులు జోడించాడు అనంతమూర్తి.

"అలా అనొద్దు. మన మధ్యఉన్న స్నేహాన్ని పురస్కరించుకుని కాదు నేనీ సన్మానం అరేంజ్ చేస్తా! కేవలం నీ అర్హతని బట్టే ఈ సంవత్సరం నిన్ను సన్మానించాలని మా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందులో నా ప్రమేయం ఏమీ లేదు" సిన్సియర్‌గా చెప్పాడు అర్జునరావ్.

అనంతమూర్తి ఆనందంతో కొద్ది క్షణాలపాటు ఏమీ మాట్లాడలేకపోయాడు.

"నీకు చేస్తున్నది ఉత్తుత్తి సన్మానం కాదు - నీ అర్హతని బట్టే చేస్తున్నాం." అని ఎదుటి వ్యక్తి అంత స్పష్టంగా చెబుతుంటే ఏ రచయితకి మాత్రం ఆనందం కలక్కుండా ఉంటుంది?

"నాకు నీ గురించి కొన్ని వివరాలు కావాలి. సన్మాన పత్రం రాయించాలి కదా! అందుకని అడుగుతున్నాను".

"అడుగు...."


"నీలోని రచయిత తొలిసారిగా ఎప్పుడు నిద్ర మేల్కొన్నాడు?"

"నా పెళ్లయిన రెండేళ్లకి..."

"అంటే కలం పట్టుకోమని మీ శ్రీమతి నిన్ను ప్రోత్సహించిందా?"

## 'రీమా' వేవ్

ప్రస్తుతం బాలీవుడ్‌లో రీమాసేన్ పేరు వినిపిస్తోంది. ఈ మాసంలో రిలీజ్ కాబోతున్న హమ్ హోగయ్ ఆప్‌కే' చిత్రంలో వీరవిహారం చేసిందంటున్నారు. ఒక ప్రక్క యాక్షన్ థ్రిల్లర్ 'జాల్' చిత్రంలో కూడా 'రీమా' బాగా స్కోర్ చేసిందని వినికిడి. తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా ఇండిపెండెంట్‌గా నిర్ణయం తీసుకునే 'రీమా' సినిమా వాళ్ళకేం కావాలో బాగా తెలిసిన నటి! తెలివైన నటి అందుకే అటు బాలీవుడ్‌లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ వీరవిహారం చేయడానికి ఉరకలేస్తుంది.



"ఒక రకంగా అంతే అనుకోవచ్చు..."

"ఒక రకంగా అంటే?"

"వివరంగా చెప్పలేను. కానీ మొత్తానికి నా రచనా వ్యాసంగానికి పరోక్షకారకులు ఖచ్చితంగా మా శ్రీమతే"

"మీ శ్రీమతి పేరు?"

"ఆండాళ్లు..."

"అయితే నీతో కలం పట్టించిన ఘనత శ్రీమతి ఆండాళ్లుగారికే దక్కుతుందన్నమాట?"

"నిస్సందేహంగా!"

"సరే. నీ తొలిరచన ఏమిటి?"

"ఖర్మ కాలిపోయింది అనే మినీ కథ 'తెలుగు దివ్వె' వారపత్రికలో ప్రచురింపబడింది అది...."

"నీ తొలి రచనని అచ్చులో చూసుకున్నప్పుడు నీకేమనిపించింది?"

"చాలా సంతోషంగా అనిపించింది. ఆకాశంలోంచి చందమామ జారి నా చేతిలో పడినంత సంబరంగా అనిపించింది".

"ఇప్పటివరకూ నువు రాసిన అయిదువందల కథల్లో నీకు బాగా నచ్చిన కథ ఏది?"

"స్మశాన వైరాగ్యం అనే కథ - ఇది కూడా 'తెలుగు దివ్వె'లోనే ప్రచురింపబడింది."

"మీ శ్రీమతి అనుక్షణం నిన్ను ప్రోత్సహిస్తూనే ఉంటుందా?"

"అవును. నేనిలా నిర్విరామంగా కథలు రాయగలుగుతున్నానూ అంటే - అయిదేళ్ల స్వల్ప వ్యవధిలో అయిదువందల కథలు రాయగలిగానూ అంటే అదంతా ఆవిడ చలవే".

"అదృష్టవంతుడివి. పోతే మరో ప్రశ్న. ఈ రచనా వ్యాసంగం వల్ల నీ సంపాదన ఎలా ఉంది?"

"ఏవంత ఆశాజనకంగా లేదు..."

"అదేం?"

"ఏవో కొన్ని పత్రికలు తప్పితే, మిగతా తెలుగు పత్రికల వాళ్లెవ్వరూ సరిగ్గా పారితోషికాలు ఇవ్వరు. ఒకవేళ ఇచ్చినా తృణమో పణమో ఇస్తారు. అది పోస్టేజీకి, కాగితాల ఖర్చుకే చాలదు."

"మరలాంటప్పుడు అలాంటి పత్రికలకి రచనలు పంపటం మానేయవచ్చు కదా?"

"ఎలా మానెయ్యమంటావు? తెలుగులో ప్రస్తుతం చాలా తక్కువ పత్రికలున్నాయ్. అనేక పత్రికలు వైండ్ అప్ అయిపోయాయ్! మనం రాసే రచనలన్నీ వెలుగు చూడాలీ అంటే పారితోషికాలు ఇవ్వని పత్రికలకి రచనలు పంపాల్సివస్తుంది!"

అర్జునరావ్ అడిగిన ప్రశ్నలన్నిటికీ ఓపిగ్గా సమాధానాలు చెప్పాడు అనంతమూర్తి.

అతన్నుండి మరికొన్ని నిజాలు రాబట్టుకుని - 'వెళ్లొస్తాను గురూ! నీ సన్మానానికి ఇంకా డేట్ డిసైడ్ చెయ్యలేదు. డిసైడ్ చేశాక మళ్లీ వచ్చి ఏ విషయమూ చెప్తాను" అంటూ శెలవు తీసుకు నిష్క్రమించాడు అర్జునరావు.

అతనలా వెళ్లిపోగానే -

"ఎవరతను?" అంటూ కిచెన్‌లో నుంచి హాల్లోకొచ్చింది ఆండాళ్లు.

"అర్జునరావ్ అని చెప్పి కళాంజలి అనే సాంస్కృతిక సంస్థకి కార్యదర్శి. అంతేకాకుండా నాకు మంచి స్నేహితుడు" చెప్పాడు అనంతమూర్తి.

"ఏంటి ఏదో సన్మానం అంటున్నాడు?"

"నాకే. అతిత్వరలో వాళ్ల సంస్థ తరపున నన్ను సన్మానించబోతున్నారట." కించిత్ గర్వంగా చెప్పాడు అనంతమూర్తి.

"ఎందుకంటా? ఇంతోటి దిక్కుమాలిన రాతలు ఇంకెవ్వరూ రాయలేరనా?" ఈసడింపుగా అంది ఆండాళ్లు "పద్దాక ఆ కాయితాలు ఖరాబు చేస్తూ కూర్చుంటారు. ఎందుకొచ్చిన రాతలవి? కూటికా గుడ్డకా? ఇలా టైం వేస్ట్ చేసే బదులు ఏదన్నా పార్ట్ టైం జాబ్ చేసుకుంటే, చన్నీళ్లకి వేణ్ణీళ్లు తోడన్నట్టు ఎంతో కొంత వస్తుంది గదా! అలా వచ్చే అదనపు ఆదాయాన్ని పొదుపు చేస్తే పిల్ల పెళ్లికయినా పనికొస్తుంది గదా? హు...... ఎవరి పిచ్చి వాళ్లకానందం."

మరింత ఈసడింపుగా అని, అతని కేసి గొంగళి పురుక్కేసి చూసినట్టు చూసి, పుటుక్కున మెటికలు విరిచి విసవిసా అక్కణ్ణించి వెళ్ళిపోయింది ఆండాళ్లు.

ఆమె వెళ్లిన దిక్కే చూస్తూ - "నీ ఛీత్కారాల్నీ సతాయింపునీ భరించలేకనే మనశ్శాంతి కోసం నేను అనుక్షణం ఇలా రచనావ్యాసంగంలో మునిగిపోతూ ఉన్నాను. అందువల్లే ఇన్ని కథలు రాసి ఇంత పేరు తెచ్చుకోగలిగాను. నిజంగా నా విజయం వెనక నువ్వే ఉన్నావు ఆండాళ్లూ" అనుకున్నాడు అనంతమూర్తి మనసులో. ❃

## ఔనా? నిజమేనా?

మాధురీదీక్షిత్ మాతృమూర్తి కాబోతుందా? ఇంతవరకు మకుటం లేని మహారాణిగా బాలీవుడ్‌లో రాజ్యమేలిన మాధురి త్వరలో ఓ బిడ్డకు తల్లి కాబోతుందన్న వార్త ప్రచారంలోకొచ్చింది.

అయితే మాధురి మాత్రం ఔను అనిగాని కాదు అనిగాని ఏమీ చెప్పడం లేదు. అదే నిజమైతే.... ఇంక మాధురి సినిమా సేవలు మరిచిపోవల్సిందేనా?

